ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755


విజయపురం మండలం మహారాజపురంలో చెట్లపైనే ఉన్న మామిడి కాయలు

మామిడి రైతుకు తీరని కష్టం

విజయపురం,జూన్ 14 (ఆంధ్రజ్యోతి):మామిడి రైతుల కష్టాలు తీరేలా లేవు.గిట్టుబాటు ధరలేక అల్లాడుతున్న వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం కేజీకి 12రూపాయల మద్దతు ధర ప్రకటించింది.రూ.4 సబ్సిడీగా అందిస్తామని, మిగిలిన రూ.8 లెక్కన గుజ్జు పరిశ్రమలు రైతుల వద్ద కొనుగోలు చేయాలని సూచించింది.మద్దతు ధరను వారికి అందేలా చూసేందుకు కలెక్టర్ సుమిత్‌కుమార్ పలు మార్లు గుజ్జు పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశమై చర్చించారు.ఫ్యాక్టరీల వద్ద అధికారయంత్రాంగాన్ని వుంచి మద్దతు ధర వారికందేలా చూసేందుకు తీవ్రంగా ప్రయత్నించారు.అయితే మామిడి రైతుల కష్టాలు మాత్రం తీరనే లేదు.టన్నుకు రూ. 8 వేలు చెల్లించేందుకు గుజ్జు పరిశ్రమలు ముందుకు రావడం లేదు.టన్నుకు రూ. 6వేలే చెల్లిస్తామన్నా మామిడి రైతులు అంగీకరించి కాయలు సరఫరా చేస్తున్నారు.అయితే మామిడిని కోసి ఫ్యాక్టరీలకు తరలించినా రెండు మూడు రోజులు ట్రాక్టర్‌లోనే కాయలుండిపోయే పరిస్థితి నెలకొంటోంది.వ్యాపారస్తుల దగ్గర మామిడి కొనుగోలు చేస్తూ తమను గుజ్జు పరిశ్రమలు ఇబ్బంది పెడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టోకెన్ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.పర్మిట్లు తీసుకునేందుకు వందలాది మంది రైతులు రోజూ ఫ్యాక్టరీల వద్ద పడిగాపులు కాయాల్సివస్తోంది. ఈ నెల 20 వరకు టోకెన్ల కోసం రావద్దని ఫ్యాక్టరీ యాజమాన్యాలు చెబుతున్నాయని,ఆలోపు వర్షం కురిస్తే మామిడికాయలు పూర్తిగా రాలిపోతాయని విజయపురం మండల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తిరుపతి జిల్లా వేపగుంట, నారాయణవనం, కేవీబీపురం ప్రాంతాల్లోని ఫ్యాక్టరీలకు సరఫరా చేస్తున్నారు.


జైన్‌ఫ్యాక్టరీ వద్ద పర్మిట్ల కోసం క్యూలో నిల్చున్న రైతులు

పర్మిట్లకోసం నడిరోడ్డుపై నిరసన

● రేపటినుంచీ పర్మిట్లతో పనిలేకుండా మామిడి సరఫరాకు అనుమతిస్తామన్న డీఆర్డీఏ పీడీ

గంగాధరనెల్లూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): గంగాధర నెల్లూరు సమీపంలోని 100 గొల్లపల్లె వద్ద వున్న జైన్‌ఫ్యాక్టరీ వద్ద పర్మిట్లు తీసుకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. వందలాదిమంది రైతులు రోజూ పర్మిట్ల కోసం రావడం.... గంటలకొద్దీ వేచిచూసి ఆఖరికి ఫ్యాక్టరీ సిబ్బంది, అధికారులతో వాదనలకు దిగడం.....చివరకు వందమంది నుంచి 300 మంది రైతులకు పర్మిట్లు ఇచ్చి మిగిలిన రైతులను తిప్పిపంపడం జరుగుతోంది.ఈ నేపథ్యంలో శనివారం ఉదయం 7గంటల కల్లా పర్మిట్ల కోసం గంగాధరనెల్లూరు మండలంలోని వివిధ గ్రామాల నుంచీ వందలాదిమంది రైతులు తరలివచ్చి క్యూలో నిలబడ్డారు.వేచి చూసి చూసి ఫ్యాక్టరీకి ఎదురుగా చిత్తూరు - పుత్తూరు రోడ్డుపై నిరసనకు దిగారు. ఈ విషయం తెలుసుకుని ఇన్‌చార్జి సీఐ శ్రీనివాసంతి అక్కడకు చేరుకుని సర్దుబాటు చేశారు. ఆ తర్వాత ఫ్యాక్టరీ సిబ్బంది 200మంది రైతులకు పర్మిట్లు అందజేశారు.మరికొంతసేపటికి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రమేష్‌బాబు ఆధ్వర్యంలో పలువురు అక్కడికి చేరుకుని రైతులకు మద్దతు తెలిపాయి. ఆ సమయానికి అక్కడే ఉన్న డీఆర్డీఏ పీడీ శ్రీదేవితో మాట్లాడారు.దీంతో ఆమె రైతులకు ఇచ్చిన పర్మిట్లను ఆదివారం వరకే అనుమతిస్తామన్నారు.సోమవారం నుంచి పర్మిట్లతో పనిలేకుండా మామిడికాయల లోడ్‌తో వచ్చి ఎవరైతే ముందు క్యూలో పెడతారో ఆ ప్రకారంగా అన్‌లోడింగ్‌కు అనుమతిస్తామని చెప్పారు.


ఫుడ్స్ ఇన్స్ ఫ్యాక్టరీలో తోతాపురి రకం నాణ్యతను అడిగి తెలుసుకుంటున్న మంత్రి

మద్దతు ధర ఇస్తున్నారా?

● ఆరా తీసిన మంత్రి అచ్చెన్నాయుడు

గుడిపాల, జూన్ 14(ఆంధ్రజ్యోతి) : మామిడికి గుజ్జు పరిశ్రమల యాజమాన్యాలు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతుధరలో రూ.8ఇవ్వాల్సిందేనని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. శనివారం గుడిపాల మండలం గొల్లమడుగు వద్ద ఉన్న ఫుడ్ ఇన్స్ ఫ్యాక్టరీని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే జగన్మోహన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని ఫ్యాక్టరీలు ప్రభుత్వం నిర్ణయించిన ధర ఇవ్వడంలేదనే ఆరోపణలు వస్తున్నాయన్నారు.రైతుల కష్టాలను మూడు నెలల ముందుగానే ఎమ్మెల్యే జగన్మోహన్ ప్రభుత్వం దృష్టికి తెచ్చారని, దీనిపై చర్చించి సబ్సిడీ కింద కేజీకి రూ. 4 ఇవ్వాలని నిర్ణయించామన్నారు. మామిడి రైతులను ఆదుకోవడానికి కంపెనీలతో సీఎం చంద్రబాబు చర్చించి ధరను నిర్ణయించారన్నారు. ఇందుకోసం రూ. 168 కోట్లను ప్రభుత్వం వెచ్చించిందన్నారు. రైతులకు వ్యక్తిగత ఖాతాల్లో సబ్సిడీ సొమ్ము జమ చేస్తామన్నారు. మామిడి పంట మండీల్లో, మార్కెట్‌లో అమ్ముకునేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు.అనంతరం రిజిస్ట్రేషన్ల కౌంటర్ల వద్ద రైతులకు కేజీకి రూ. 8ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.ఉద్యానశాఖ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర బాబు, కమిషనర్ శ్రీనివాసులురెడ్డి, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, జేసీ విద్యాధరి, మాజీ ఎమ్మెల్యేలు ఏఎస్ మనోహర్, గాంధీ, టీడీపీ జిల్లా అధ్యక్షులు సీఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మండల టీడీపీ నేతలు సుబ్రహ్మణ్యం నాయుడు, బాలాజీ నాయుడు, హేమాద్రి నాయుడు, అనిల్‌కుమార్, పీటర్, ఉదయ, సుమతి, మురళీ నాయుడు, జయచంద్ర, సాంబశివనాయుడు, గోళ్ల హరిప్రసాద చౌదరి, చంద్రమోహన్, కిట్టు, మేయర్ అముద, కాజూరు బాలాజి పాల్గొన్నారు.

టోకెన్ల కోసం బారులు తీరిన రైతులు

మంత్రి అచ్చెన్నాయుడు వస్తుండడంతో టోకెన్లను తొందరగా ఇస్తారని భావించిన రైతులు వందల సంఖ్యలో ఫ్యాక్టరీ వద్దకు చేరుకున్నారు.తీరా మంత్రి పర్యటన ముగించుకుని వెళ్లాక రెండు రోజుల తరువాత అన్‌లోడ్ చేసుకోవడానికి మండల టీడీపీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు ఒప్పించి రైతులను పంపించారు.

వెంకటరమణ
హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్
డి.నెం. 10-3-206/ఎ3/ఎ, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2258183, 9490109100
ప్రముఖ గుండె వైద్య నిపుణులు
డా॥ సి.వెంకటరమణ
ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ)
సంపూర్ణ గుండె చికిత్స
పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్
వెంటిలేటర్ సదుపాయం
24 గం॥ ఐసియు
ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు
డా॥ ఆర్.నిరుపమ
ఎం.బి.బి.ఎస్., డిజిఓ
పిల్లలు లేనివారికి చికిత్స
గర్భిణీ స్త్రీలకు చెకప్
నార్మల్ డెలివరీ & సిజేరియన్ సెక్షన్‌లు
EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL
24 గంటలు ఎమర్జెన్సీ, ICU
Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు

కాణిపాకం కిటకిట


ఆలయం వెలుపలకు వ్యాపించిన భక్తుల క్యూలైను

ఐరాల(కాణిపాకం), జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కాణిపాక క్షేత్రం శనివారం భక్తులతో పోటెత్తింది. ఉదయం నుంచే వేల సంఖ్యలో తరలిరావడంతో క్యూలైన్లు నిండిపోయి, ఆలయం వెలుపలకు వ్యాపించాయి. దీంతో స్వామి దర్శనానికి సుమారు నాలుగు గంటలకు పైగా సమయం పట్టింది. భక్తులకు ఇబ్బంది లేకుండా ఈవో పెంచలకిషోర్ చర్యలు చేపట్టారు. ఆదివారం కూడా రద్దీ కొనసాగే అవకాశాలు ఉన్నాయని ఈవో తెలిపారు. అందుకనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

రేషన్ కార్డుదారులకు శుభవార్త

జూలై నుంచి రాగులు, సజ్జలు, మిల్లెట్ల పంపిణీ



తిరుపతి(నేరవిభాగం), జూన్ 14 (ఆంధ్రజ్యోతి): రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వచ్చే నెల నుంచి ఉచిత బియ్యంతోపాటు కందిపప్పు, చక్కెర, రాగులు, సజ్జలు, మిల్లెట్లు పంపిణీ చేయడానికి చర్యలు చేపట్టింది. దీనికి సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలని రేషన్ షాపు డీలర్లకు ఆదేశాలు జారీ చేసింది. తద్వారా జిల్లాలో 5.91లక్షల కార్డుదారులకు లబ్ధి చేకూరనుంది. కార్డుకు రెండు నుంచి మూడు కిలోల రాగులు, తృణధాన్యాలు పంపిణీ చేయనున్నారు. తృణధాన్యాలు కావాల్సిన వారికి బియ్యంలో కోత విధించనున్నారు.

బస్సు ప్రమాదంలో గాయపడ్డ ఆర్టీసీ డ్రైవర్ కన్నుమూత


డ్రైవర్ కర్ణ (ఫైల్ ఫొటో)

గంగాధరనెల్లూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక రాష్ట్రం హోస్కోట వద్ద బస్సు ప్రమాదంలో గాయపడ్డ ఆర్టీసీ డ్రైవర్ వి.ఎల్.కె.కుమార్‌రెడ్డి అలియాస్ డ్రైవర్ కర్ణ శనివారం మృతి చెందారు. గురువారం రాత్రి చిత్తూరు నుంచి బెంగళూరుకు వెళుతున్న ఆర్టీసీ బస్సు హోస్కోట వద్ద ముందు వెళుతున్న లారీని ఓవర్‌టేక్‌చేయబోయి ఢీకొట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్ కర్ణకు మొదట హోస్కోట ఆస్పత్రిలో చికిత్స అందించారు. తర్వాత మెరుగైన వైద్యంకోసం బెంగళూరుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం డ్రైవర్ కర్ణ మృతి చెందారు. గంగాధరనెల్లూరు మండలం తూగుండ్రం గ్రామానికి చెందిన డ్రైవర్ కర్ణ మృతదేహాన్ని బెంగళూరు నుంచి స్వగ్రామానికి ఆదివారం తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఆయన బంధువులు తెలిపారు.


కుటుంబీకులతో ఆనందం పంచుకుంటున్న విశ్వక్ అగర్వాల్, ఆరుష్ లక్ష్మణ్, జ్ఞానీషారెడ్డి


యశ్వంత్, దేవేంద్రన్, మౌనిక


హరిత, గుణభూషణ్, కీర్తి

నీట్‌లో మెరిశారు

● తిరుపతి, చిత్తూరు విద్యార్థులకు జాతీయస్థాయి ర్యాంకులు

తిరుపతి(విద్య),జూన్ 14(ఆంధ్రజ్యోతి):ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష నీట్‌లో జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. మే 4వ తేదీన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో జరిగిన పరీక్షకు దేశవ్యాప్తంగా 24 లక్షలమంది హాజరుకాగా జిల్లా నుంచి 4,333 మంది రాశారు. ఎన్‌టీఏ శుక్రవారం ఈ ఫలితాలను విడుదల చేసింది. జిల్లా విద్యార్థులు జనరల్, వివిధ కేటగిరీల్లో జాతీయ స్థాయి ర్యాంకులు సాధించారు. తిరుపతికి చెందిన ఇంజినీర్ మహేష్, పద్మావతి దంపతుల కుమారుడు కుంచెపు విశ్వక్ అగర్వాల్ 573 మార్కులతో కేటగిరీ విభాగంలో 114, జనరల్లో 4,747 ర్యాంకు సాధించాడు. ప్రైవేట్ వైద్యులు డాక్టర్ కిరణ్, డాక్టర్ శైలజ కుమారుడు ఒ.ఆరుష్ లక్ష్మణ్ 337వ ర్యాంకు సాధించాడు. డాక్టర్ సతీష్ చంద్ర, డాక్టర్ పావని కుమార్తె చప్పిడి జ్ఞానీషారెడ్డి 607 మార్కులతో 582 కేటగిరీ ర్యాంకు, 934 జనరల్ ర్యాంకు సాధించాడు. డెంటల్ సర్జన్లు డాక్టర్ ఈశ్వర్, డాక్టర్ శాంతకుమారి కుమారుడు వి.యశ్వంత్ 1,024 కేటగిరీ ర్యాంకు సాధించారు. చిత్తూరుకు చెందిన రైతు వెంకటేశ్వర్లు, కమల దంపతుల కుమారుడు దేవేంద్రన్ 1,365 కేటగిరీ ర్యాంకు సాధించాడు. చంద్రగిరి హెడ్ పోస్టాఫీస్ పోస్టల్ అసిస్టెంట్ హేమంత్‌కుమార్, శ్రీలత కుమార్తె అలుగంటి మౌనిక 587 మార్కులతో కేటగిరీ విభాగంలో 1,393వ ర్యాంకు, 2,567 జనరల్ ర్యాంకు సాధించింది.మైదుకూరుకు చెందిన ఉపాధ్యాయులు గంగులయ్య, చిన్నక్క దంపతుల కుమార్తె ఎన్.హరిత 2,121 ర్యాంకు సాధించింది. తిరుపతికి చెందిన ప్రైవేట్ ఉద్యోగి విజయ్‌కుమార్, యామిని దంపతుల కుమారుడు జి.గుణభూషణ్ 2,460 కేటగిరీ ర్యాంకు సాధించాడు. తిరుపతికి చెందిన వ్యాపారి డి.గోపి, భార్గవిల కుమార్తె దాసరి కీర్తి 557 మార్కులతో కేటగిరీ విభాగంలో 3,831 ర్యాంకు సాధించింది. వీరందరూ తిరుపతిలోని నారాయణ, చైతన్య కళాశాలల్లో చదివారు.

సాఫీగా ఎస్జీటీల బదిలీ కౌన్సెలింగ్

చిత్తూరు సెంట్రల్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): ఎస్జీటీ బదిలీ కౌన్సెలింగ్ శనివారం సాఫీగా సాగింది. చిత్తూరులోని పర్మన్ స్కూల్‌లో చిత్తూరు, తిరుపతి డీఈవోలు వరలక్ష్మి, కుమార్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు మొదలై రాత్రి వరకు సాగింది. వరుస సంఖ్య 2001 నుంచి 3094 వరకు కౌన్సెలింగ్ పూర్తయింది.ఆదివారం ల్యాంగ్వేజ్ పండిట్, మైనర్ మీడియా టీచర్లకు బదిలీ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు.

జనారణ్యంలోకి జింకలు


పత్రపల్లెలోకి వచ్చిన జింక

యాదమరి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): జనావాసాల్లోకి రెండు జింకలు వచ్చాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. యాదమరి మండలంలోని పత్రపల్లె గ్రామ సమీపంలోని చెరకుతోట వద్దకు శనివారం సాయంత్రం రెండు జింకలు అటవీ ప్రాంతం నుంచి వచ్చాయి. వీటిల్లో ఒక జింకకు స్వల్ప గాయాలు ఉండటంతో అటవీశాఖ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారొచ్చి గాయపడిన జింకను చికిత్స నిమిత్తం చిత్తూరు పశువైద్యశాలకు తరలించినట్లు ఎఫ్‌బీవోలు డిల్లీరాణి, అరుణ తెలిపారు. కుక్కల దాడిలో జింక గాయపడినట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

వైభవంగా సంకటహర గణపతి వ్రతం



ఐరాల(కాణిపాకం), జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకంలో సంకటహర గణపతి వ్రతాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం మూల విరాట్‌కు అభిషేకం చేసి.. సిద్ధి, బుద్ధి సమేత వరసిద్ధుడి ఉత్సవర్లను ఆలయ ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. అక్కడున్న వేదికపై కొలువుదీర్చి ఎదురుగా భక్తులను కూర్చోబెట్టి సంకటహర గణపతి వ్రతాన్ని నిర్వహింపజేశారు. రాత్రి ఉత్సవర్లను స్వర్ణరథంపై ఉంచి ఆలయ మాడవీధుల్లో ఊరేగించారు. స్వామిని దర్శించుకోవడానికి వందలాదిగా భక్తులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మురళీమోహన్, ఈవో పెంచలకిషోర్, ఏఎస్పీ రాజశేఖర్ రాజు, ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు కోదండపాణి, వాసు, ఆలయ ఇన్‌స్పెక్టర్లు బాలాజీనాయుడు, రవి తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరకు తోతాపురి కొనాల్సిందే..!

● స్పష్టం చేసిన మంత్రి అచ్చెన్నాయుడు


సభలో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

చిత్తూరు సెంట్రల్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): మామిడి రైతుకు కష్టం వచ్చింది. ప్రభుత్వం ఆదుకునేందుకు ముందుకు వచ్చింది. ఫ్యాక్టరీ యాజమాన్యాలు సహకరించి తోతాపురి కిలో రూ.8కి ఖచ్చితంగా కొనాల్సిందే. లేకుంటే ప్రభుత్వం తనపని తాను చేసుకుపోతుందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. జిల్లాలో మామిడి రైతుల కష్టాలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు శనివారం వచ్చిన మంత్రి, రైతులు, పల్ప్ ఫ్యాక్టరీ యాజమాన్యాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంగసముద్రం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.వరి, ఉల్లి, టమోటా, మిర్చి, ఇప్పుడు మామిడి పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది చంద్రబాబు ప్రభుత్వమేనన్నారు.2018లోనూ మామిడి రైతులకు నష్టం వస్తే, దేశంలోనే మొదటి సారిగా కిలోకు రూ.2.30 ఇచ్చామని గుర్తు చేశారు. ఈసారి అధిక దిగుబడుల కారణంగా మామిడి రైతులు నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతో కిలోకు ఏకంగా రూ.12 మద్దతు ధర ప్రకటించామన్నారు.ఇంత ధరకు కొనలేమంటే కుదరదని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనాల్సిందేనని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. ఫ్యాక్టరీలకు గత రెండేళ్ళ లాభాలు వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ రూ.8కి తక్కువ కొంటే ప్రభుత్వం తన పని తను చేసుకుపోతుందన్నారు. ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు అభ్యర్థన మేరకు 30 ఎకరాల్లో మార్కెట్ యార్డు పనులు పూర్తి చేస్తామన్నారు.

కుప్పం పీఈఎస్‌లో అరుదైన న్యూరో సర్జరీ

కుప్పం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కుప్పం పీఈఎస్ వైద్య కళాశాల న్యూరో సర్జరీ విభాగం ఆధ్వర్యంలో శస్త్రచికిత్స నిర్వహించినట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. వారు తెలిపిన వివరాల మేరకు... శాంతిపురం మండలం రాళ్లబూదుగూరుకు చెందిన కోదండపాణి (57) పక్షవాతంతో బాధపడుతున్నాడు. అతనికి టీమి ప్లీజియా అభివృద్ధి చెంది కుడికాలు, కుడి చెయ్యి పనిచేయకుండా పోయింది. బెంగళూరులోని ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేశారు గాని ఇన్‌ఫెక్షన్ కావడంతో పక్షవాతం నయం కాలేదు. అప్పటికే లక్షలు ఖర్చు చేయడంతోపాటు జ్ఞాపక శక్తిని కూడా కోల్పోయాడు. చివరికి కోదండపాణి బంధువులు కుప్పం పీఈఎస్ స్పెషాలిటీ ఆసుపత్రికి వచ్చి ఇక్కడి ప్రఖ్యాత న్యూరో సర్జన్ నిమ్‌హాన్స్ గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ మయూర్ కాకును సంప్రదించారు. ఆయన వెంటనే పేషెంట్‌ను అడ్మిట్ చేసుకున్నారు. సత్వరం కోదండపాణికి క్రెనియాటమి శస్త్ర చికిత్స చేసి, గతంలో శస్త్ర చికిత్స జరిగిన ప్రదేశం నుంచి సుమారు 200 మిల్లీలీటర్ల చీము బయటకు తీసివేశారు. దీంతో సుమారుగా రెండు నెలలుగా మంచంపై ఉన్న వ్యక్తి ఇప్పుడు కోలుకుని సొంతంగా నడుస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ అరుదైన శస్త్ర చికిత్సను ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా నిర్వహించినందున పేషెంట్ కోదండపాణి కుటుంబానికి ఎలాంటి ఖర్చు లేకుండా ఆర్థిక ఊరట లభించింది. అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించినందుకు న్యూరో సర్జరీ వైద్య నిపుణులు డాక్టర్ మయూర్‌ను పీఈఎస్ యాజమాన్యం అభినందించినట్లు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంటు డాక్టర్ ఎన్‌కే.సుబ్రమణ్యం తెలిపారు.

టిప్పర్ ఢీకొని ఇద్దరు యువకుల మృతి

● మరొకరికి తీవ్ర గాయాలు





మృతిచెందిన బాబు , మహమ్మద్ (ఫైల్ ఫొటోలు) - ప్రమాద స్థలం వద్ద గుమికూడిన జనం

బైరెడ్డిపల్లె, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తీర్థం గ్రామ సమీపంలో శనివారం ద్విచక్రవాహనాన్ని టిప్పర్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాలిలా... తీర్థం గ్రామానికి చెందిన రఫీక్, బాబు, మహమ్మద్ అనే వ్యక్తులు సొంత పనిపై ద్విచక్రవాహనంలో ముళబాగల్‌కు వెళుతుండగా దాసార్లపల్లె వైపు నుంచి వస్తున్న టిప్పర్ తీర్థం గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో బాబు (25), మహమ్మద్ (28) అక్కడికక్కడే మృతిచెందగా రఫీక్ (25) తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం కుప్పం పీఈఎస్ ఆస్పత్రికి తరలించారు. బైరెడ్డిపల్లె పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మళ్లీ టమోటా ధరలు తగ్గుముఖం



సోమలలో పొలం వద్ద ఆవులకు మేతగా రెండో రకం టమోటాలు

సోమల, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): టమోటా ధరలు మూడు రోజుల ముచ్చటగా పెరిగి అదే స్థాయిలో తగ్గుముఖం పడుతున్నాయి. శనివారం 15 కిలోల బాక్సు ధర రూ. 160 లకు చేరుకుంది. మూడు రోజుల క్రితం 15 కిలోల బాక్సు రూ.330, రూ.350 పలికింది. పెరిగినంత వేగంగా అదే స్థాయిలో మూడు రోజులుగా రూ.300, రూ.230, రూ.160 లుగా క్రమంగా తగ్గుముఖం పట్టింది. దీంతో పాటు రెండో రకం టమోటాలు మార్కెట్‌కు తీసుకు రావద్దని మండీ యజమానులు తెలపడంతో ఆ కాయలను రైతులు పొలాల వద్దనే వదిలేసి పశువులకు మేతగా వేస్తున్నారు. జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో నాటిన టమోటా పనికి రాకుండాపోతుంది. ప్రస్తుతం ఏప్రిల్‌లో నాటిన తోటల్లో కోతలు చేసిన రైతుల పొలాల్లో 100 బాక్సులు కోతలు చేస్తే 50 శాతం రెండో రకం, మూడో రకం కాయలే ఉన్నాయి. సగం బాక్సులనే మార్కెట్‌కు తీసుకెళ్లినా ధరలు పలకడం లేదు. రైతుల పొలాల వద్ద రెండో రకం టమోటాలు పడేసిన దృశ్యాలే కనిపిస్తున్నాయి. అధికారులు స్పందించి టమోటా రైతుకు గిట్టుబాటు ధరలు కల్పించాలని రైతులు కోరుతున్నారు.

వెండి పాత్రల విరాళం



ఈవోకు వెండి పాత్రలు అందజేస్తున్న చంద్రశేఖర్

ఐరాల (కాణిపాకం), జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి తిరుపతికి చెందిన చంద్రశేఖర్ తన కుటుంబీకులతో కలసి వెండి దీపం, నైవేద్య పాత్రలను విరాళంగా శనివారం అందించారు. ఇవి 3,500 గ్రాముల బరువున్నాయని, వీటి విలువ రూ.3,80,000 ఉంటుందని ఈవో పెంచలకిషోర్ తెలిపారు. అనంతరం దాతకు దర్శన ఏర్పాట్లు చేశారు. ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్ కోదండపాణి, సీఎఫ్‌వో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శాప్ చైర్మన్‌ను కలిసిన రజని



శాప్ చైర్మన్‌కు హాకీస్టిక్ ఇస్తున్న రజని

తిరుపతి(క్రీడలు), జూన్ 14 (ఆంధ్రజ్యోతి): శాప్ డైరెక్టర్‌గా నియమితులైన హాకీ క్రీడాకారిణి రజని శనివారం శాప్ చైర్మన్ రవినాయుడుని కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు హాకి స్టిక్‌ను బహుమతిగా అందజేశారు. అనంతరం ఆయన ఆమెకు శాలువకప్పి సత్కరించారు. మరో డైరెక్టర బొమ్మినేని శివ(అనంతపురం)కూడా రవినాయుడుని కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తిరుపతికి చెందిన బాక్సింగ్ క్రీడాకారుడు వై.ముకేష్‌సాయిని శాప్ చైర్మన్ రవినాయుడుని శనివారం కలిశారు.

అలరించిన బాలు స్మారక సంగీత కచేరి



బాలు పాటలు ఆలపిస్తున్న గాయనీ గాయకులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి సందర్భంగా తిరుపతి ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో శనివారం సంగీత కచేరీ ప్రారంభమైంది. గాయకులు ఉదయ్‌భాస్కర్, సురభి శ్రావణి, స్నిగ్ధ, ప్రవస్థి, రేణుకుమార్, నరసింహ, తదితరులు బాలు పాటలను ఆలపించి ఆకట్టుకున్నారు. అనంతరం తిరుపతి ఫిలిం సొసైటీ చైర్మెన్ వేణుగోపాలరెడ్డి, అధ్యక్షులు వైఎస్ బాబు సత్కరించారు. . అంకితం నీకే అంకితం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సభలో పారిశ్రామికవేత్త పీసీ రాయలు, టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, తిరుపతి ఫిలిం సొసైటీ చైర్మెన్ వేణుగోపాలరెడ్డి, అధ్యక్షులు వైఎస్ బాబు, చదలవాడ కవిత, స్నేహ డేకార్స్ అధినేత రాజు, జీఎల్ మనోహర్ తదితరులు మాట్లాడారు. సంగీత సామ్రాజ్యంలో ఎస్‌పి బాలసుబ్రమణ్యం అజరామరుడని కీర్తించారు. కార్యక్రమంలో తిరుపతి ఫిలిం సొసైటీ ఇన్‌చార్జి కార్యదర్శి శాంతావాణి, కోశాధికారి ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

పాళెంలో ఏనుగుల గుంపు విధ్వంసం

● టమోటా, కొబ్బరి, మామిడి పంటలకు తీవ్ర నష్టం




ఏనుగుల దాడిలో ధ్వంసమైన టమోటా పంట - ధ్వంసమైన మామిడిచెట్లు

కల్లూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలంలో పంటలపై ఏనుగుల గుంపు దాడులు కొనసాగుతున్నాయి. మండలంలోని పాళెం పంచాయతీలో శుక్రవారం రాత్రి ఏనుగుల గుంపు టమోటా, కొబ్బరి, మామిడి తదితర పంటలను ధ్వంసం చేయడంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ముందుగా తూర్పు విభాగం అటవీ ప్రాంతంలోని సూరప్పచెరువు నుంచి బయలుదేరిన ఏనుగుల గుంపు పాళెం వద్దకు చేరుకున్నాయి. గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యులు మురళీధర్‌కు చెందిన టమోటా పంటలను ఏనుగుల గుంపు ధ్వంసం చేశాయి. అక్కడే ఉన్న డ్రిప్ పైపులను విరిచేశాయి. రైతులు సోమశేఖర్, చంద్రకు చెందిన మామిడిచెట్ల కొమ్మలను ఏనుగుల గుంపు ధ్వంసం చేశాయి. రైతు కుమార్‌కు చెందిన కొబ్బరిచెట్లను ధ్వంసం చేసిన ఏనుగుల గుంపు పశుగ్రాసాన్ని తొక్కేశాయి. అక్కడి నుంచి తిరుగుముఖం పట్టిన ఏనుగుల గుంపు మార్గంలోని పలు మామిడిచెట్ల కొమ్మలను విరుచుకుంటూ అడవిలోని చింతలవంక వద్దకు చేరుకున్నట్లు స్థానికులు తెలిపారు. శనివారం ఉదయం ఏనుగుల దాడిలో ధ్వంసమైన పంటలను అటవీశాఖ సిబ్బంది పరిశీలించారు.

డైజిన్ సిరప్ అడిగితే చర్మవ్యాధి లోషన్ ఇచ్చారు

తిరుమలలో మెడికల్‌షాప్ నిర్వాకం - వాంతులతో ఆస్పత్రిలో చేరిన షికారీ



మూసివేసిన మెడికల్ షాప్

తిరుమల, జూన్14(ఆంధ్రజ్యోతి): జీర్ణం కావడం లేదని డైజిన్ సిరప్ ఇవ్వమని అడిగిన వీరరాఘవ అనే షికారీకి తిరుమలలోని మెడికల్ షాప్‌లో చర్మవ్యాధికి వినియోగించే లోషన్ ఇచ్చాడు. శరీరానికి వెలుపల వాడాల్సిన లోషన్‌ను తాగడంతో ఆ షికారీకి వాంతులు పట్టుకున్నాయి. గురువారం ఈ సంఘటన జరిగింది. ఆందోళనతో వీరరాఘవ అశ్విని ఆస్పత్రికి వెళ్లగా వైద్యులు విషయాన్ని గుర్తించి టీటీడీ రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో రెవిన్యూ అధికారులు తిరుమలలోని మెడికల్ షాపులపై శుక్ర,శనివారాల్లో దాడులు నిర్వహించారు. ఆరు దుకాణాలకు లైసెన్సులు కూడా లేవని గుర్తించారు. వాటిని మూసేశారు. చాలా షాపుల్లో బీఫార్మసీ, డీఫార్మసీ చదివివారు కాదు కదా కనీసం డిగ్రీ చదివిన వారు కూడా లేరు. వీరు భక్తులకు తమకు తోచిన మందులు ఇస్తూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని గ్రహించారు. తనిఖీలు పూర్తయ్యాక టీటీడీకి నివేదిక ఇస్తామని రెవిన్యూ అధికారులు తెలిపారు. చర్మవ్యాధి మందు తాగిన వీరరాఘవ ఆరోగ్య పరిస్థితి కుదుటపడుతోందని వైద్యులు తెలిపారు.

వైసీపీ మిగిల్చిన చెత్త,రుణాన్ని క్లియర్ చేస్తున్నాం

● పురపాలక మంత్రి నారాయణ



డంపింగ్‌యార్డు వద్ద సూచనలిస్తున్న మంత్రి నారాయణ

తిరుపతి, జూన్14(ఆంధ్రజ్యోతి) : గత వైసీపీ ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను, రూ.10 లక్షల కోట్ల అప్పును వదిలేసి వెళ్లిందని, దార్శనికత ఉన్న సీఎం చంద్రబాబు ఈ చెత్తను, అటు రుణాన్ని క్లియర్ చేసే బాధ్యత తీసుకున్నారని రాష్ట్ర పురపాలక శాఖ డాక్టర్ నారాయణ అన్నారు. శుక్రవారం ఆయన రామాపురం డంపింగ్ యార్డ్‌ను ఏపీజీబీసీ చైర్మన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, మున్సిపల్ అధికారులు తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటివరకు 45 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేశామన్నారు. రాబోయే మూడు నెలలలో 35 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేయడానికి వేగవంతంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. తిరుపతి జిల్లాలో జిగ్మా కంపెనీ రోజుకు 900 టన్నుల చెత్తను క్లియర్ చేస్తున్నారన్నారు. ఈక్రమంలోనే పరిశీలించేందుకు వచ్చామన్నారు. ఆర్థికంగా రాష్ట్రం ఎంత కష్టంలో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీల అమలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం అమల చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ డీసీ అమరయ్య, ఎంఈ గోమతిలు పాల్గొన్నారు.

పూడి-ఏర్పేడు మధ్య కొత్త రైలు మార్గం

రూ.490.97 కోట్లు మంజూరు - రైల్వే జంక్షన్‌గా పూడి



తిరుపతి (సెంట్రల్)జూన్14(ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే, దక్షిణ రైల్వేల మధ్య వున్న పూడి-ఏర్పేడు రైల్వేస్టేషన్ల మధ్య నూతన రైలు మార్గం ఏర్పాటు చేయడానికి రైల్వే బోర్డు రూ490.97 కోట్లు నిధులు మంజూరు చేసింది. రెండు స్టేషన్ల మధ్య 25.4 కిలో మీటర్లు రైలు మార్గం వేస్తారు. నాలుగేళ్లలో దీనిని పూర్తి చేస్తారు. దక్షిణ భారత దేశం నుంచి ఉత్తర భారత దేశంలోని ప్రధాన నగరాలకు తక్కువ సమయంలో వస్తురవాణా చేయడానికి రైల్వే బోర్డు ఈ నూతన రైలు మార్గాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకుంది. దీంతో పూడి రైల్వే స్టేషన్ కూడా జంక్షన్ కానుంది. ఈ మార్గంలో చెల్లూరు సమీపంలో ఒక రైల్వేస్టేషన్ కూడా వస్తుంది. ఈ రైలు మార్గం పూర్తి చేస్తే రేణిగుంట రైల్వే జంక్షన్‌లో రైళ్ల రాక పోకల ఒత్తిడి తగ్గుతుంది. ఈ ప్రాంతం నుంచి రైతులు పండించే ఉత్పత్తులు దూరప్రాంతాలకు రవాణా చేసే అవకాశాలు పెరుగుతాయి. రేణిగుంట,ఏర్పేడు మండలాల్లో వున్న భారీ పరిశ్రమల ఉత్పత్తులు కూడా రవాణా చేయడానికి అనుకూలంగా వుంటుంది.

తిరుపతిపై చిన్నచూపెందుకు?

స్థానిక సమస్యలను దక్షిణ కోస్తా రైల్వే జీఎం అయినా పరిష్కరిస్తారా?

తిరుపతి (సెంట్రల్) జూన్ 14 (ఆంధ్రజ్యోతి): దక్షిణమధ్యరైల్వేలో భాగంగా ఉన్న తిరుపతి జిల్లా తీవ్ర వివక్షకూ, నిరాదరణకూ గురవుతోందనే బాధ ఈ ప్రాంత ప్రజల్లో ఉంది. ప్రపంచ ప్రసిద్ధ హిందూ క్షేత్రం ఉన్న తిరుపతికి దేశం నలుమూలల నుంచీ ప్రయాణీకుల రాకపోకలు ఉంటాయి. ఆదాయమూ ఉంటుంది. అయినా అభివృద్ధి వాటాలో మాత్రం ఈ ప్రాంతం అలక్ష్యానికి గురవుతోంది. తిరుపతి రైల్వేస్టేషన్, రేణిగుంట జంక్షన్‌లకు సంబంధించిన ప్రతిపాదనలు ఏళ్ల తరబడి అతీగతీ లేకుండా మగ్గుతున్నాయి. ఆదివారం జిల్లాకు వస్తున్న దక్షిణ కోస్ట్ రైల్వే కొత్త జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్ మీద ప్రజలు కోటి ఆశలతో ఉన్నారు. అధికారులతో ఆయన సమీక్షించి తగిన చర్యలుతీసుకుంటారనే నమ్మకంతో ఉన్నారు. జిల్లా ప్రజలు అనేక ఏళ్లుగా కోరుతున్నవి ఇవీ..

రేణిగుంట స్టేషన్‌లో రైళ్లకి చోటులేదు: రేణిగుంట రైల్వేస్టేషన్ రోడ్డు నంబరు ఒకటి(ప్లాట్ ఫారం ఒకటి) నుంచి గూడూరు వైపు వెళ్లే రైలు మార్గాన్ని కలుపుతూ చేపట్టాల్సిన రైలు మార్గం అనుసంధానం పనులు 20 ఏళ్లుగా జరుగుతూనే ఉన్నాయి. ఈ పనులకోసం నిర్మించిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకొనే స్థాయికి వెళ్లింది.రేణిగుంట రైల్వే జంక్షన్‌లో మరో టెర్మినల్ చేయాలి. ప్లాట్ ఫారాలు ఖాళీ లేక రాత్రి సమయాల్లో పొలిమేర్లలో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు గంటల తరబడి వేచివుండవలసి వస్తోంది. ఇది రైళ్లలో చోరీలు చేసే ముఠాలకు అనువుగా మారింది. రేణిగుంట సంతవద్దగేటు నెంబరు(112)స్థానంలో అండర్‌బ్రిడ్జిలు నిర్మించాల్సి ఉంది.

- భారత రైల్వేలో ఏగ్రేడ్-1 రైల్వేస్టేషన్లలో ఒకటైన తిరుపతిలో బాలాజీ డివిజన్ ఏర్పాటు కలగానే మిగిలింది.
- తిరుపతిలోనూ రైల్వేస్టేషన్‌లో నిర్మాణ పనులు సాగుతూనే ఉన్నాయి. వేలాది మంది ప్రయాణించే ఈ స్టేషన్‌లో ప్రజలు ముప్పుతిప్పలు పడుతున్నారు.

రైల్వే జీఎం పర్యటన ఇలా



విశాఖపట్టణంలో నూతనంగా రైల్వేజోన్ ఏర్పాటు చేసిన అనంతరం దక్షిణ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజరుగా బాధ్యతలు తీసుకున్న సందీప్ మాథూర్ విశాఖపట్టణం నుంచి ఆదివారం రాత్రి రేణిగుంటకు చేరుకుంటారు. సోమవారం ఉదయం తిరుమలకు వెళ్ళి శ్రీవారిని దర్శించుకుంటారు. తర్వాత తిరుపతికి చేరుకొని రైల్వే స్టేషన్‌ను పరిశీలిస్తారు.

- తిరుచానూరు రైల్వేస్టేషన్ నిర్మాణాలు నత్తలతో పోటీ పడుతున్నాయి. దీనిని ప్రయాణికులకు ఎప్పుడు అందుబాటులోకి తెస్తారో తెలియదు.
- తిరుపతి పడమటి రైల్వేస్టేషన్‌వద్ద రేల్ కళ్యాణ్ మండపం నిర్మాణాలు కూడా ఎంతకీ పూర్తికావడం లేదు.
- పుణ్యక్షేత్రాల మధ్య మెము ప్యాసింజర్ రైళ్ళు నడపాలి.
- తిరుపతి-రేణిగుంటల మధ్య మూడవ రైలు మార్గం ఏర్పాటు చేయాలి.
- చంద్రగిరి రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేయాలి.
- సీఆర్ఎస్ సామర్థ్యం పెంచాలి.
- తిరుపతి వెస్ట్ రైల్వేస్టేషన్ అభివృద్ధి చేయాలి. ప్యాసింజర్ రైళ్ళను అక్కడ నుంచే నడిపేవిధంగా అభివృద్ధి పనులు చేపట్టాలి.
- పాకాల రైల్వే జంక్షన్‌రు తగిన ప్రాధాన్యత కల్పించి అభివృద్ధి పనులు చేపట్టాలి.

వరసిద్ధుడి సేవలో ప్రముఖులు




న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ మధుసూదన్‌రావుకు, రాజశేఖర్‌కు జ్ఞాపికను అందిస్తున్న ఏఈవో రవీంద్రబాబు



మురళి రంభకు జ్ఞాపికను అందిస్తున్న ఈవో పెంచలకిషోర్

ఐరాల(కాణిపాకం), జూన్ 14 (ఆంధ్రజ్యోతి): స్వయంభు కాణిపాక వరసిద్ధుడిని శనివారం పలువురు ప్రముఖులు వేర్వేరుగా దర్శించుకున్నారు. వీరిలో.. ఏపీ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాజశేఖర్, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ మధుసూదన్‌రావు, ఏపీ సీబీఐ డీఐజీ మురళి రంభ ఉన్నారు. వీరిని ఈవో పెంచలకిషోర్ ఆహ్వానించి స్వామి దర్శన ఏర్పాట్లు చేశారు. ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు కోదండపాణి, వాసు, ఆలయ ఇన్‌స్పెక్టర్లు రవి,బాలాజీనాయుడు, ఆలయ మాజీ చైర్మన్ మణినాయుడు తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ వర్సిటీ ఈసీగా డాక్టర్ మాధవి



తిరుపతి(వైద్యం), జూన్ 14(ఆంధ్రజ్యోతి): డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌గా ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి ప్రొఫెసర్ డాక్టర్ కె.మాధవిని నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమె ఎస్వీ వైద్య కళాశాలలో 24 ఎండీ సీట్లను 41కి పెంచేందుకు కృషి చేశారు. ఓ మహిళ కడుపులోని 34 కేజీల గడ్డను శస్త్ర చికిత్స చేసి విజయవంతంగా తొలగించారు. సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఈసీగా అవకాశం కల్పించింది.

నాగలాపురం పీహెచ్‌సీలో ఆటాపాట

బయటి వ్యక్తులతో కలిసి సిబ్బంది డాన్స్ వీడియోలు వైరల్



నాగలాపురం పీహెచ్‌సీలో బయటి వ్యక్తులతో కలిసి డ్యాన్సులు వేస్తున్న సిబ్బంది

తిరుపతి(వైద్యం), జూన్ 14(ఆంధ్రజ్యోతి): సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని పిచ్చాటూరు, నాగలాపురం పీహెచ్‌సీల్లో శుక్రవారం బ్లాక్ లెవల్ పబ్లిక్ హెల్త్ యూనిట్(బీఎల్‌పీహెచ్‌యూ)ను డీఎంహెచ్‌వో బాలకృష్ణనాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆదిమూలం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత నాగలాపురం ప్రాథమిక వైద్యశాల(పీహెచ్‌సీ) సిబ్బంది కొందరు బయటి వ్యక్తులతో కలిసి ఏకంగా ఆస్పత్రిలోనే పాటలు పాడుతూ డ్యాన్సులు వేయడం విమర్శలకు తావిచ్చింది. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ విషయంపై ఆంధ్రజ్యోతి డీఎంహెచ్‌వో బాలకృష్ణనాయక్‌ను వివరణ కోరగా ఈ విషయం మా దృష్టికి రాలేదని అయినా పీహెచ్‌సీలో అనధికారికంగా ఆటపాటల వంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి ఇందుకు కారకులపై తప్పక చర్యలు తీసుకుంటామన్నారు.

అడిగోపుల కవితాసంపుటి ఆవిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నగర, సాహిత్య ప్రముఖులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూన్ 14 (ఆంధ్రజ్యోతి): అడిగోపుల వెంకటరత్నం రాసిన అక్షరాల మొలకెత్తుతూనే ఉంటాయి కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అడిగోపుల వెంకటరత్నం తొలి వర్ధంతి సందర్భంగా తిరుపతిలోని వేమన విజ్ఞాన కేంద్రంలో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్వీయూ వీసీ అప్పారావు, ద్రవిడ వర్సిటీ మాజీ వీసీ సత్యనారాయణ, ఎస్వీయూ ఓఆర్‌ఐ డైరెక్టర్ పీసీ వేంకటేశ్వర్లు, కవులు కొత్వాలు అమరేంద్ర, మల్లేశ్వరరావు, నిర్వాహకులు మల్లారపు నాగార్జున తదితరులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కవిగా అడిగోపుల ఆలోచనలు నేటి సమాజానికి చాలా అవసరమన్నారు. ఈ సందర్భంగా అడిగోపుల పురస్కారాలను రావెల సాంబశివరావు, జి. రమేష్‌బాబుకు అందజేశారు. కార్యక్రమంలో సాకం నాగరాజ, బీరం సుందరరావు, పలువురు సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి రథోత్సవం



అప్పలాయగుంటలో రథోత్సవంలో ఊరేగుతున్న శ్రీవారు

వడమాలపేట, జూన్ 14(ఆంధ్రజ్యోతి): మండంలోని అప్పలాయగుంటలో కొలువై ఉన్న ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామివారు రథాన్ని అధిరోహించి మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. మంగళ వాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ శ్రీవారి రథోత్సవం కనులపండుగగా సాగింది. భక్తులు ఉప్పు, మిరియాలు రథంపై చల్లి మొక్కులు చెల్లించారు. భక్తులు విశేషంగా గోవింద నామాలు పలుకుతూ రథాన్ని లాగుతూ ముందుకు నడిపించారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం గావించారు. సాయంత్రం ఉభయ దేవేరులతో ప్రసన్న వేంకటేశ్వరుడిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఊయలలో అధిష్ఠింపజేసి ఊంజల సేవ నిర్వహించారు. రాత్రి అశ్వవాహనంపై శ్రీవారు మాడవీధుల్లో విహరించారు. భక్తులు నారికేళ కర్పూర నీరజానాలు సమర్పించారు. డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, ఆలయ అధికారి శివకుమార్, ఆలయ ప్రధాన అర్చకుడు సూర్యకుమారాచార్యులు, కంకణ భట్టార్ తిప్పయ్యఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.



అశ్వవాహనంపై మాడవీధుల్లో విహరిస్తున్న శ్రీనివాసుడు

నేర్చుకుంటుంటేనే వైద్య విద్యకు రాణింపు



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్‌ఆర్.కృష్ణారావు తదితరులు

కుప్పం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): నిరంతరం నేర్చుకుంటూ పోతేనే వైద్య విద్యకు రాణింపు ఉంటుందని కుప్పం పీఈఎస్ వైద్య కళాశాల డీన్ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్‌ఆర్.కృష్ణారావు అన్నారు. పీఈఎస్ వైద్య కళాశాలలో డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో జనరల్ మెడిసిన్ విభాగం వారిచే శనివారం పీజీ విద్యార్థుల కోసం నిరంతర వైద్య విద్యా కార్యక్రమం నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలతో మరింత వైద్య విజ్ఞానం విద్యార్థులకు అందుతుందన్నారు. వైద్యరంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ వృత్తిలో దూసుకుపోతేనే ఉన్నతమైన వైద్యులుగా గుర్తింపు పొందగలరని చెప్పారు. పీఈఎస్ విద్యార్థులే కాక ఇతర కళాశాలల నుంచి 320 మంది విద్యార్థులు కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ ఉమా, పీఈఎస్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు, ఇతర అధ్యాపకులు, పీజీ వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి


గ్రంథాలయ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీ రెడ్డెప్ప

పుంగనూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డెప్ప, విశ్రాంత ప్రొఫెసర్ వెంకటరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని అడవినాథునికుంటలోని మోడల్ పాఠశాలలో నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తకాలను ఎక్కువగా చదవడంతో ఉన్నత ఫలితాలు సాధించడానికి అవకాశాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రొఫెసర్ శ్రీనివాసులు, విశ్రాంత బ్యాంక్ అధికారి రెడ్డెప్ప, కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ వెంకటరెడ్డియాదవ్, శ్రీనివాసులు, రెడ్డెప్పరెడ్డి, అమరనాథ్ పాల్గొన్నారు.

మహాభారత ఉత్సవాలకు దాతల విరాళం


భాగవతారిణికి విరాళం అందజేస్తున్న దాతలు

సోమల, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): సోమల సమీపంలోని భారతంమిట్టలో మహాభారత యజ్ఞం సందర్భంగా శనివారం పంచపాండవ ఆలయంలో పలువురు దాతలు పూజలు చేపట్టారు. నిర్వాహకులకు విరాళాలు అందజేశారు. ఉభయదారులు గంగాధరం, కనకరత్నం, వెంకట్రమణ, నరసింహులు ఆధ్వర్యంలో హోమాలు చేశారు. భాగవతారిణి నాగరత్న ఇలావంతుని వధ ఘట్టాన్ని ఆలపించారు. అలాగే మహాభారత యజ్ఞం నిర్వహణకు బోయకొండ దేవస్థానం మాజీ చైర్మన్ ఎస్.కే. రమణారెడ్డి రూ.50 వేలు, మేటిమందకు చెందిన టీడీపీ నాయకుడు వై.మధుసూదన్ నాయుడు, మోహన్‌నాయుడు, రూ. 20 వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు, ఇరికిపెంట ఎంపీటీసీ హరినాథ్, టీడీపీ నాయకులు వై. సాంబయ్య, సీఎం. సురేశ్, మునీశ్వర్‌రావు, రఘు, మనినాయుడు, చలపతి, మేకల గంగాధరం తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE
THAT NOT TO SALE / VOID OF SALE

To
The General Public
There is a dispute between my client C.Kuppaswamy, Palamaner and one C.Palli Kondaiah resident of Baliji Palle (V) B.Palem (Mandal) regarding property mentioned hereunder and so pleased be taken this notice for consideration. Therefore there is any sale to be obtained with respect to said property is void.
SCHEDULE : Chittoor District- Palamaner Municipality Area - Palamaner Town- Kotha peta L.B. Nagar- 11th Ward- (Old 28 Ward- it belonged to Gantavooru)- in which S.No. 604-1-Dry- total extent 4.87 cents- in which a site measuring E-W- 98 Feet & N-S-21 Feet-in which a RCC Building measuring E-W- 67 Feet & N-S-21 Feet with bore & motor etc - the site with RCC building situated within the following **boundaries:**-North: Site of Baireddy palle Sathya Narayana Chetty. East : Kalva West: 11 Feet width Road runs from North to South, South: Site of V.C.Muninarayana Chetty.
Place: Chittoor
Date : 14-06-2025
V.MOHAN RAMI REDDI, B.A.,B.L.,
Advocate,Chittoor,
Cell: 9440939038,8790256367

చౌడేపల్లె తహసీల్దార్‌గా పార్వతి



చౌడేపల్లె, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): చౌడేపల్లె తహసీల్దార్‌గా పార్వతి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రజలు సమస్యలపై తనను నేరుగా కలవొచ్చని.. అర్జీలకు పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు.

దారి ఆక్రమించారని నిరసన


కుటుంబ సభ్యులతో కలిసి నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

పుంగనూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధునికి ప్రభుత్వం కేటాయించిన భూములకు వెళ్లే దారి కొందరు ఆక్రమించారంటూ కుటుంబ సభ్యులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని భీమగానిపల్లె పంచాయతీ వెంకటాద్రికాలనీలో కాపురం ఉన్న స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎమ్మెల్యే బానాల కృష్ణమూర్తికి అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ పరిపాలన కాలంలో కొంత భూమిని కేటాయించారు. ఆ భూమిలో బానాల కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నారు. అయితే కొంత మంది ఆ భూమిలోకి వెళ్లే మార్గాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారని, దీంతో భూమిలోకి వెళ్లడానికి తమకు ఇబ్బంది జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పరిశీలించి ఆక్రమణను తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బానాల ప్రసాద్, బీజేపీ నాయకులు జగదీశ్‌కుమార్‌రాజు, పెద్దమఠం బాబు, చంద్రరాజు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు తెలియజేయాలి


మాట్లాడుతున్న బీజేపీ పట్టణ అధ్యక్షుడు జగదీష్‌రాజు


పుంగనూరు రూరల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రతిఒక్కరూ సైనికుల్లా పని చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు జగదీష్‌రాజు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రధాని మోదీ అధికారం చేపట్టి 11 ఏళ్లు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతూ పేద ప్రజల అభివృద్ధికి ప్రత్యేక పథకాలు తీసుకొస్తున్నట్లు వివరించారు. నాయకులు మల్లికారాణి, పెద్దమఠంబాబు, ప్రసాద్, ఉమాశంకర్, నానబాల కుమార్, డిష్‌రాజారెడ్డి, వెంకటరెడ్డి, శివయ్య, మణిమొదలియార్, జగన్నాథం, నాగరాజ, రమేశ్, చంద్రశేఖర్‌రాజు, అమరనారాయణ పాల్గొన్నారు.

పేదలకు అండగా ఎమ్మార్పీఎస్

సోమల, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): బడుగు బలహీన వర్గాలకు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని జిల్లా ఇన్‌చార్జి ధనరాజ్‌పల్లె కిశోర్ తెలిపారు. శనివారం సోమల దళితవాడ రామాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 31 ఏళ్ల ఉద్యమ పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగాలను కొనియాడారు. జూలై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామనాథం, మండల అధ్యక్షుడు రవి, నియోజకవర్గం ఇన్‌చార్జి నరసింహులు, శుభకర్, సురేంద్ర, ప్రకాశ్, వెంకట్రామయ్య, దొరస్వామి, కృష్ణయ్య, ఆర్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా...
హంద్రీ-నీవా వంతెన మలుపు

● గుంతలమయంతో వాహనచోదకుల అవస్థలు



హంద్రీ-నీవా వంతెన మలుపులో రోడ్డుపై ఇరువైపులా ఏర్పడ్డ గుంతలు

రామకుప్పం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): రామకుప్పం-రాజుపేటక్రాస్ రహదారిలో రాజుపేట సమీపంలోని హంద్రీ-నీవా కాలువ వంతెన మలుపు ప్రమాదాలకు నెలవుగా మారింది. బ్రిడ్జికి ఇరువైపులా తారురోడ్డుపై గుంతలు ఏర్పడటంతో ఈ పరిస్థితి నెలకొంది. రామకుప్పం మండలంలోని 75 శాతం గ్రామాల ప్రజలు కుప్పం, వి.కోట, కర్ణాటక రాష్ట్రం కేజీఎఫ్, కోలారు పట్టణాలకు రోజూ ద్విచక్రవాహనాల్లో ఈ రహదారిలోనే రాకపోకలు సాగిస్తారు. ఇక్కడ రోడ్డుకిరువైపులా ఏర్పడ్డ గుంతలతో తీవ్ర అసౌకర్యానికి గురవుతూ ప్రయాణిస్తున్నారు. ఏమాత్రం అజాగ్రత్త వహించినా వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురికావాల్సిందే. వారం రోజుల్లో రెండు ద్విచక్ర వాహనాలు అదుపుతప్పడంతో ఇద్దరు తీవ్రగాయాలకు గురై ఆసుపత్రి పాలయ్యారు. అంతేకాకుండా ఈ రహదారిలో పలుచోట్ల గుంతలు ఏర్పడ్డాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రామకుప్పం-రాజుపేటక్రాస్ రహదారికి మరమ్మతులు చేపట్టి, రాజుపేట వద్ద ఉన్న హంద్రీ-నీవా వంతెనకు ఇరువైపులా రోడ్డుపై స్పీడ్‌బ్రేకర్లు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

యోగా సాధనతో ఆయురారోగ్యాలు


కుప్పంలో యోగాసనాలు సాధన చేస్తున్న మున్సిపల్ కమిషనర్ తదితరులు

కుప్పం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): యోగా, ధ్యానం సాధనతో ఆయురారోగ్యాలు పొందిన పౌర సమాజం ఉన్నతమవుతుందని మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 21న నిర్వహించనున్న యోగాంధ్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కుప్పం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం సన్నాహక యోగా కార్యక్రమం జరిపారు. యోగా సాధనకు ముందు కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ప్రపంచ యోగా దినోత్సవానికి చిన్నాపెద్దా, అధికారి, సేవకుడు అనే తేడా లేకుండా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది, పట్టణవాసులు కొందరు కలిసి యోగాసనాలు సాధన చేశారు.

● **పలమనేరు:** పలమనేరు బాలికోన్నత పాఠశాల ఆవరణలో శనివారం జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువుతో పాటు మున్సిపల్ కమిషనర్ ఎన్.వి.రమణారెడ్డి, మేనేజర్ ఖాదర్‌మొహిద్దీన్, ఇతర అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సచివాలయాల సిబ్బంది, ఆర్పీలు యోగాలో పాల్గొన్నారు.

● **చౌడేపల్లె:** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని తహసీల్దార్ హనుమంతు పేర్కొన్నారు. శనివారం కొలింపల్లె పాఠశాలలో యోగాపై జరిగిన అవగాహన కార్యక్రమం లో పాల్గొని సూచనలిచ్చారు.

● **రామకుప్పం:** రామకుప్పం మండలం పంద్యాలమడుగు ఉన్నత పాఠశాలలో తెలుగు యువత మండల అధ్యక్షుడు విశ్వనాథ్, పీఎంకే తాండాలో ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణానాయక్, ననియాలలో ఎస్టీసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కామరాజనాయక్, విజలాపురంలో టీడీపీ యూనిట్ ఇన్‌చార్జి రామ్మూర్తి, ఎస్ఎంసీ చైర్మన్ కృష్ణారెడ్డి, వీర్నమలలో జేయి, రాజారాం విద్యార్థులతో కలిసి యోగాసనాలు చేశారు.


పలమనేరు బాలికోన్నత పాఠశాలలో...


చౌడేపల్లె: కొలింపల్లె పాఠశాలలో...


రామకుప్పం మండలం విజలాపురంలో...

చెక్‌డ్యాంల నిర్మాణాలు వేగవంతం చేయాలి

● ఎమ్మెల్యే అమరనాథరెడ్డి


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కౌండిన్య నది పరీవాహక ప్రాంతంలో చెక్‌డ్యాంల నిర్మాణాన్ని వేగవంతంగా చేపట్టాలని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. పలమనేరులోని తన కార్యాలయంలో శనివారం ఇరిగేషన్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. కౌండిన్య నది పరివాహక ప్రాంతంలో నాలుగు చెక్‌డ్యాంల మరమ్మతులు, ఏడు కొత్త చెక్‌డ్యాంలు అవసరముందని గతంలో గుర్తించి మొత్తం 11 చెక్‌డ్యాంల కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపామని.. ఆ పనులు ఏ మేరకు జరుగుతున్నాయని ఇరిగేషన్ డీఈ చోక్లానాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే కైగల్, గంగన్న శిరస్సు ప్రాజెక్టుల పనులు ఏ స్థాయిలో ఉన్నాయని.. ఇబ్బందులుంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. గంగవరం మండలం అటుకురాళ్లపల్లిలో చెరువు కట్ట మరమ్మతులు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అనుమతులు ఇప్పిస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. పనులన్నీ త్వరగా పూర్తిచేసేందుకు అధికారులు కృషిచేయాలని ఆదేశించారు. సమావేశంలో ఏఈ లక్ష్మీనారాయణ, టీడీపీ నాయకులు కిషోర్‌గౌడు, సోమశేఖర్‌గౌడు, ప్రతాప్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

పుంగనూరు రూరల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మనస్తాపంతో ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం పుంగనూరు మండలంలో చోటు చేసుకుంది. బాధితుల కథనం మేరకు.. మండలంలోని బండ్లపల్లె పంచాయతీ పెద్దనెల్లూరుపల్లెకు చెందిన అగస్తి కుమారుడు ప్రేమకుమార్ (29) తల్లిదండ్రులు మందలించారని పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం పుంగనూరు ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్సలు అందించారు.

వేణుగోపాలస్వామికి పూజలు

చౌడేపల్లె, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : స్థానిక బజారువీధిలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకాలు చేపట్టారు. ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం


పుంగనూరు : సీఎం చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళలు

పుంగనూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలుపుకున్నారని శనివారం పట్టణంలోని పలువురు మహిళలు స్థానిక బాలాజీ థియేటర్ సమీపంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం కుటుంబంలో ఒక్కరికే అమ్మఒడి ఇచ్చేవారని, ప్రస్తుత ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అంతమందికి తల్లి ఖాతాల్లో 'తల్లికి వందనం' సాయం జమ చేయడంతో ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మధుసూదన్‌రాయల్, అనిల్‌కుమార్ రాయల్, సయ్యద్, నూర్బు, పర్వేజ్, అఫ్రాజ్, ముబారక్, గంగాధర్, సిద్దన్న, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


పలమనేరు లక్ష్మీనగర్ పాఠశాల వద్ద పుష్పాభిషేకం

● **పలమనేరు:** ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు తల్లికి వందనం సాయం మహిళల ఖాతాల్లో జమచేయడంతో శనివారం పలమనేరు లక్ష్మీనగర్ కాలనీ వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పుష్పాభిషేకం చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

జాబ్ మేళాల్లో 642 మంది ఉద్యోగాలకు ఎంపిక


గంగవరం: క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు


కుప్పం: ఉద్యోగాలు పొందిన యువతతో బీసీఎన్, వివిధ కంపెనీల ప్రతినిధులు

కుప్పం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం కెరీర్ జాబ్ ఫెయిర్ 2025, కనెక్ట్ 3.0 పేరుతో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు నిరుద్యోగుల నుంచి విశేష స్పందన లభించింది. కుప్పం నియోజకవర్గం నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, పొరుగున ఉన్న తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన నిరుద్యోగులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. 30కి పైగా ప్రసిద్ధి చెందిన ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు పాల్గొని నిర్వహించిన ఇంటర్వ్యూలలో మొత్తం 627 మంది యువతీ యువకులు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు బీసీఎన్ విద్యా సంస్థల చైర్మన్ బీసీ.నాగరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో బీసీఎన్ విద్యా సంస్థలు ఎప్పుడూ ముందుంటాయని చెప్పారు. కార్యక్రమంలో కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ ఎస్.సునీల్ రాజ్, ప్రిన్సిపాల్ ఎస్.సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.భాస్కరన్, సీడీవో జయకుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

● **గంగవరం:** స్థానిక ఎంవీఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన 15 మంది విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీసుధ తెలిపారు. శనివారం బెంగళూరుకు చెందిన టాలెంటైజ్ కంపెనీ వారు ఎంవీఆర్ డిగ్రీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన 15 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ.2.40 లక్షల నుంచి రూ.3.60 లక్షల వరకు వేతనాలు ఇవ్వనున్నట్లు కంపెనీ హెచ్.ఆర్ ఉదయకుమార్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

WANTED
మదనపల్లెలోని BSA హాస్పిటల్ నందు పనిచేయుటకు గైనకాలజిస్ట్, నర్సులు, ల్యాబ్‌టెక్నీషియన్స్ కావలెను. సంప్ర: 94404 49625, 91103 12799
AJT - 1304

WANTED
తిరుపతిలోని రైల్వేస్టేషన్ ఎదురుగా ప్రముఖ లాడ్జినందు పనిచేయుటకు అనుభవం గల రూంబాయ్స్, క్లీనింగ్ లేడీస్ కావలెను. సంప్ర: 98485 86831, 79893 91110
AJT - 1335

WANTED
Wanted B.Sc., Chemistry Male / Female, M/s Coastal Laboratories Graddagunta (V), Akkampeta, Tada (M), Tirupati. Cont. 7013332427. Email : info@coastal-labs.com
AJT - 239874

WANTED
Wanted teachers for Primary,Higher class All Subjects and Computers Teacher, Hostel COOK, for a Reputed School in S.N Puram, Tirupati. Attractive salary. 9290898331, 7013881383.
AJT - 1332

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 237592

ప్లాట్స్ ఫర్ సేల్
తిరుపతి ఐఐటి దగ్గర నేషనల్ హైవేకి అనుకొని అత్యంత ప్రమాణాలతో కూడిన తుడ అప్రూవ్డ్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, డైరెక్ట్ ఓనర్. ఫోన్ : 9502774175 / 7995992114
AJT - 1333

PLOTS FOR SALE
తిరుపతి రేణిగుంట ఇంటర్నేషనల్ Airport ఎలక్ట్రానిక్స్ సిటీ ప్రక్కన సిగ్నేచర్ గార్డెన్స్ ఎదురుగా తుడా ఫైనల్ అప్రూవడ్ సెమి కమర్షియల్ ప్లాట్స్ అమ్మబడును నేరుగా సంప్ర :8096783848
AJT -1297

VEHICLE FOR SALE
» KA-41B-7907 TOYOTA ETIOS GD Model 2016, AP-26TL-4174 MAHINDRA BOLERO PICK UP Model 2018 వాహనములు 21.6.2025న ఉదయం 10-30 ని.లకు అమ్మబడును. వివరములకు అరుణా ఫైనాన్స్ లిమిటెడ్. ✆ 91337 34102, 91823 19359
AJB- 311

ఇల్లు అమ్మకము
➡ రేణుగుంట, రాజ రాజేశ్వరి నగర్‌లో 300 చ॥గ॥ల స్థలంలో షుమారు 9వేల Sft. కట్టబడిన ఇల్లు అమ్మకానికి కలదు. సంప్ర॥ 94402 64527.
AJG-239303

ADMISSIONS
ఇంటర్మీడియట్ తప్పక పాస్ కావాలన్న విద్యార్థులు తిరుపతి నందు గల SLV జూనియర్ కాలేజీలో ఉద్యోగ అవకాశాలు గల Nursing + BiPC, MLT+BiPC, CSE+MPC గ్రూప్‌లో చేరండి. బాల/బాలికలకు హాస్టల్ వసతి కలదు. సంప్ర. : 9550310199
AJT - 1306

CHANGE OF NAME
I, JABEENATAJ KOTAGALLU (Old Name) W/o Kutagal Shaik Abdul Khadar, resident of Door No.2-823/6, R.T.C. Nallagutta, Piler Town, Post & Mandal, Annamayya District, A.P.-517214, I have changed my name as KUTAGAL SHAIK JABIN TAJ (New Name), W/o Kutagal Shaik Abdul Khadar.
AJT -1338

CHANGE OF NAME
I, HASHRAFUN KOTAGALLU (Old Name) W/o Late Kotagallu Peeran Saheb, resident of Door No.2-823/6, R.T.C. Nallagutta, Piler Town, Post & Mandal, Annamayya District, A.P.-517214, I have changed my name as KUTAGAL SHAIK ASRIFUN (New Name), W/o Late Kotagallu Peeran Saheb
AJT - 1339


CHANGE OF NAME
I, KOTAGALLU ABDUL KHADER (Old Name) S/o Late Kotagallu Peeran Saheb, resident of Door No.2-823/6, R.T.C. Nallagutta, Piler Town, Post & Mandal, Annamayya District, A.P-517214. I have changed my name as KUTAGAL SHAIK ABDUL KHADAR (New Name). S/o Late Kotagallu Peeran Saheb
AJT - 1337

NEUROLOGIST
డా.కె.నిరంజన్ బాబు, M.D (Med), D.M (Neuro) పక్షవాతం (Stroke), I.C.U (24hrs), ఫిట్స్ (మూర్ఛ) తలనొప్పి, మైగ్రేన్ తలతిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాలు నొప్పులు, సంప్ర. సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట, తిరుపతి సెల్ : 94944 03825.
AJT - 239953

రియల్ ఎస్టేట్
➡ 2.5 ACRES LAND SUITABLE FOR FARM LAND /VILLAS /LAYOUT, 20 minutes FROM TIRUPATI AND 100 mts FROM NH 205 CHENNAI-TIRUPATI HIGHWAY.CONT: 9445253860.
AJG-239181

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి


జన్మదిన
శుభాకాంక్షలు
అభిమానం ఆయన అభిమతం..
మనసు విప్పి మాట్లాడే సంస్కారం.. పిలిస్తే పలికే మనస్తత్వం...
అడిగిన వెంటనే ఆపన్నహస్తం అందించే హృదయం...
సమాజసేవా తత్పరతను మదినిండా నింపుకున్న జనహృదయనేత
మా శ్రేయోభిలాషి, మా ప్రియ మిత్రుడు
చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి
శ్రీ గంగారపు గోపి గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి
ఆశీస్సులతో మరెన్నో ఉన్నత పదవులు
అలంకరించాలని కోరుకుంటూ..
టి.ఉమాకాంత్‌రెడ్డి
టి.సురేష్‌బాబు
శ్రీ గంగారపు గోపి గారు
చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి,
మాజీ ఎంపిటిసి సభ్యులు
ఎన్.అశోక్‌కుమార్
బి.రమేష్
టి.నరేంద్రకుమార్
Meghna Steels & Cements
Mayuri Ceramics
AKSHAYA INFRA | ADARSH CONSTRUCTIONS
SLV BUILDERS | SVS BUILDERS
BANGALORE



యోగాతో మానసిక ప్రశాంతత

నగరి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): యోగాతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎంఈవో శ్రీదేవి తెలిపారు. గుండ్రాజుకుప్పం ఆది ఆంధ్ర వాడ ప్రాథమిక పాఠశాలలో యోగాపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: కార్వేటినగరం మండలం కృష్ణాపురం రిజర్వాయర్ వద్ద నగరి డీఎస్పీ అజీజ్, కార్వేటినగరం సీఐ హనుమంతప్ప, ఎస్ఐలు సుమన్, వెంకటసుబ్బయ్య, చిన్నరెడ్డెప్ప, ఏఎస్ఐ మునికృష్ణలు సిబ్బందితో కలిసి యోగసనాలు వేశారు. ● వెదురుకుప్పం మండల పరిధిలో యోగా రిహార్సల్ విజయవంతమైందని ఎంపీడీవో పురుషోత్తం తెలిపారు. అన్ని సచివాలయాలవద్ద కార్యక్రమం జరిగిందన్నారు.


యోగాసనాలు వేస్తున్న డీఎస్పీ అజీజ్, పోలీసులు

మా సమస్యలు పరిష్కరించండి

మంత్రికి పీఏసీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ వినతి


మంత్రితో విజయకుమార్‌రెడ్డి తదితరులు

గంగాధరనెల్లూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను పరిష్కరించాలని మంత్రి అచ్చెన్నాయుడికి పీఏసీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు శనివారం గుడిపాల మండలం పానాటూరులో వినతిపత్రం ఇచ్చారు. జిల్లా అధ్యక్షుడు విజయకుమార్ రెడ్డి, నేతలు రమేష్, శ్రీధర్, దిలీప్ రామ్మూర్తి, వెంకటరాముడు, మురుగన్ పాల్గొన్నారు.

ఏడీ బాధ్యతల స్వీకరణ


విజయ్‌మోహన్‌ను సన్మానిస్తున్న పాడి రైతులు

పూతలపట్టు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): పూతలపట్టు పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకుడి(ఏడీ)గా డాక్టర్ విజయ్‌మోహన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏడీని పాడిరైతులతో కలిసి టీడీపీ మాజీ కన్వీనర్ ప్రతాపనేని చంద్రమౌళి సన్మానించారు.

వైభవంగా మాతమ్మ తిరునాళ్ల

విజయపురం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మహారాజపురం అరుంధతివాడలో శనివారం మాతమ్మ తిరునాళ్ల వైభవంగా జరిగింది. ఆలయ ఆవరణంలో తపస్మాన్ ఏర్పాటు చేశారు. పిన్నపెద్ద పురుషోత్తం పాల్గొన్నారు.

వెదురుకుప్పం: కార్వేటినగరం తూర్పు అరుంధతీవాడలో మాతమ్మ తిరునాళ్ల సందర్భంగా శనివారం సాయంత్రం వనం కొరికే కార్యక్రమం జరిగింది.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

నగరి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): రక్తదానం.. ప్రాణదానంతో సమానమని నగరి ఏరియా వైద్యశాల రక్త నిల్వ కేంద్ర వైద్యులు స్పందన తెలిపారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా 20 యూనిట్ల రక్తాన్ని దాతల నుంచి సేకరించారు. మెడికల్ సూపరింటెండెంట్ మంజుల, డాక్టర్ కార్తీక్ పాల్గొన్నారు.

నీవానదిలో మృతదేహం

పూతలపట్టు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): పూతలపట్టు-పెనుమూరు మండలాల పరిధిలో ఉన్న నీవానదిలో ఓ మృతదేహాన్ని స్థానికులు శనివారం రాత్రి గుర్తించారు. చనిపోయింది మహిళా లేదా పురుషుడా అన్నది పోలీసులు గుర్తించలేకపోతున్నారు.

దండుమారియమ్మ జాతర

వెదురుకుప్పం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం కోటచెరువులో దండుమారియమ్మ జాతర సంబరాలు శనివారం జరిగాయి. గ్రామంలో గెరిగను ఊరేగించారు. కార్యనిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.









జన్మదిన శుభాకాంక్షలు
నిరాడంబరులు, నిగర్వి, అకుంఠిత దీక్షాపరులు, అంకిత భావంతో ప్రజల శ్రేయస్సుకు పాటుపడుతున్న మా బావ చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి శ్రీ గంగారపు గోపి గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. శ్రీనివాసుని ఆశీస్సులతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ..
శ్రీ గంగారపు గోపి గారు
చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి,
మాజీ ఎంపిటిసి సభ్యులు
ఎం.లోకేష్
శ్రీమతి ఎస్.లక్ష్మి & శ్రీ వి.శ్రీధర్ చౌదరి,
S.S.V. Infraa, Bengaluru



జన్మదిన శుభాకాంక్షలు
క్రమశిక్షణ, విలువలే ఆభరణాలుగా కలిగి..
ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే మా ఆత్మీయ
నాయకులు చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి
శ్రీ గంగారపు గోపి గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
శ్రీ గంగారపు గోపి గారు
చిత్తూరు పార్లమెంటు అధికార ప్రతినిధి
మాజీ ఎంపిటిసి సభ్యులు
పి.జగన్నాథం
మూర్తిగాని వూరు
ఇ.రెడ్డిప్పనాయుడ
ఎర్రచెరువుపల్లి
బి.వినాయక నాయుడు
లక్ష్మయ్యవూరు
పి.గుణశేఖర్
బొమ్మసముద్రం
యుగంధర్
బొమ్మసముద్రం
ఓ.రవీంద్ర
కమ్మపల్లి
ఇ.రవి
మొరవపాటూరు
విజయ్‌కుమార్
తోటవారిపల్లి
కె.చంద్రశేఖర్‌నాయుడు
కొండకిందపల్లి
మనోహర్‌నాయుడు
అంద్రవారిపల్లి
వై.కిరణ్
లక్ష్మయ్యవూరు
జగదీష్
కొండ్రెడ్డి కండ్రిగ

గాయపడ్డ వివాహిత మృతి


పూర్ణిమ (ఫైల్ ఫొటో)

ఐరాల, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వివాహిత ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మామిడిగుంటపల్లెకు చెందిన రాజేష్, పూర్ణిమ దంపతులు తమ కుమారులు హేమంత్, నిశాంత్‌తో కలిసి ద్విచక్ర వాహనంలో బుధవారం చిత్తూరుకు వెళుతుండగా లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. హేమంత్ ఎడమ భుజం విరగ్గా, చిన్నకుమారుడు నిశాంత్ స్వల్పంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం రాజేష్‌ను తిరుపతిలోని రుయాకు, పూర్ణిమను తమిళనాడులోని రాణిపేట సీఎంసీకి తరలించారు. భర్త గురువారం మృతి చెందగా, భార్య శనివారం ఉదయం మృతి చెందింది. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల సంరక్షణ బాధ్యతను పెద్దనాన్న చిట్టిబాబు తీసుకున్నాడని స్థానికులు తెలిపారు. రెండ్రోజుల వ్యవధిలోనే దంపతులు మృతి చెందడంతో మామిడిగుంటపల్లెలో, పూర్ణిమ స్వగ్రామమైన తవణంపల్లె మండలం తడకరలోనూ విషాదఛాయలు అలుముకున్నాయి.

రైతులకు సరిపడా వేరుశనగ విత్తనాలివ్వండి


అచ్చెన్నాయుడికి వినతి పత్రమిస్తున్న సతీష్‌నాయుడు

వెదురుకుప్పం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): రైతులకు సరిపడా వేరుశనగ విత్తనాలను ఇవ్వాలని వెదురుకుప్పం మండల తెలుగు యువనేత బాష్యం సతీష్‌నాయుడు కోరారు. ఈ మేరకు శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి అచ్చెన్నాయుడిని కలిసి వినతిపత్రమిచ్చారు. మంత్రి సానుకూలంగా స్పందించారు.

ముగిసిన ముత్యాలమ్మ జాతర

చిత్తూరు కల్చరల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): తేనెబండలో ముత్యాలమ్మ జాతర శనివారంతో ముగిసింది. ఉత్సవర్లను నీవానది ఒడ్డుకు తీసుకొచ్చి, భక్తులు అగ్నిగుండ ప్రవేశాన్ని నిర్వహించారు. అనంతరం అమ్మవారికి జలనివాసం వేడుకగా జరిగింది. ఆలయ ఈవో వెంకటరాయలు, ఉత్సవ నిర్వాహకుడు యుగంధర్‌బాబు పాల్గొన్నారు.

ఘర్షణపై కేసు నమోదు

చిత్తూరు అర్బన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఇరువర్గాల ఘర్షణపై వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. చామంతిపురానికి చెందిన రేఖ, మల్లికార్జున దంపతులు, రాజేష్ పక్కపక్కనే నివాసముంటున్నారు. వీరి మధ్య ఉన్న పాతకక్షల నేపథ్యంలో శనివారం రాజేష్‌తో దంపతులు ఘర్షణ పడి, గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

మామిడి ఉత్పత్తులు దేశీయంగా వాడుకోవాలి

ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు ● మార్కెట్ యార్డు నిర్మాణానికి నిధులివ్వండి: ఎమ్మెల్యే జగన్మోహన్


సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే జగన్మోహన్, వేదికపై మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ ప్రసాదరావు, చుడా చైర్‌పర్సన్ హేమలత, మేయర్ అముద తదితరులు

చిత్తూరు సెంట్రల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మామిడి ఉత్పత్తులను దేశీయంగానే వాడుకుంటే రైతులకు, గుజ్జు ఫ్యాక్టరీ యాజమాన్యాలకు సమస్యలు రావని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు అన్నారు. శుక్రవారం మంగసముద్రంలోని మామిడి రైతుల బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. మామిడి రైతులకు ఆదుకోవాలనే ఉద్దేశంతో కిలోకు రూ.4 చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపారు. మామిడి ఉత్పత్తులను ఆలయాల్లో ప్రసాదాలుగా, బడి పిల్లలకు పదార్థాలుగా ఇస్తే సమస్య పరిష్కారమవుతుందని చెప్పారు. ఎమ్మెల్యే జగన్మోహన్ మాట్లాడుతూ.. మామిడి కిలోకు రూ.12 మద్దతు ధర ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ఇక రైతుల కష్టాలను తీర్చడంలో కలెక్టర్ సుమిత్ కుమార్, జేసీ విద్యాధరి కృషి ఎంతో ఉందని కొనియాడారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గత ప్రభుత్వం పనులు ప్రారంభించిన 30 ఎకరాల్లో మార్కెట్ యార్డును నిర్లక్ష్యం చేసిందని, దీన్ని పూర్తి చేయడానికి నిధులు కేటాయించాలని కోరారు. ఇదే విషయాన్ని మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు రాజన్ కూడా ప్రస్తావించారు. దీనిపై స్పందించిన మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గిట్టుబాటు ధర స్థిరంగా ఉండాలని కోరుతూ టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరాజు, బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, మామిడి రైతుల సంక్షేమ సంఘం నేతలు ఆనందనాయుడు, జనార్దన్ తదితరులు మంత్రికి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్, డైరెక్టర్ హార్టికల్చర్, సెరికల్చర్ శ్రీనివాసులు, డైరెక్టర్ మార్కెటింగ్ సురేష్‌కుమార్, రీజనల్ డైరెక్టర్ రామాంజనేయులు, మేయర్ అముద, చుడా చైర్‌పర్సన్ కటారి హేమలత, డీసీసీబీ పర్సన్ ఇన్‌చార్జి అమాస రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మనోహర్, జిల్లా సీడీసీఎంఎస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం, చిత్తూరు పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు అరుణ పాల్గొన్నారు.

నేడు కళాకారుల సమ్మేళనం

చిత్తూరు కల్చరల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): నాగయ్య కళాక్షేత్రంలో ఎం.వి.కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కళాకారుల సమ్మేళనం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎం.వి.శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సినీనటుడు రాజేంద్ర ప్రసాద్, రచయిత సుద్దాల అశోక్ తేజ, పారిశ్రామికవేత్త జి.సుబ్రహ్మణ్యం శర్మ హాజరు కానున్నారని పేర్కొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

వెదురుకుప్పం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు శనివారం సీడీకండ్రిగ సర్పంచ్ ఆకుల మంగమ్మ కుటుంబీకుల వితరణతో అన్నదానం జరిగింది. అలాగే స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

బహిరంగ ప్రకటన

చిత్తూరు జిల్లా, చిత్తూరు మండలం, చిత్తూరు టౌన్, కట్టమంచి పోస్టు, కట్టమంచి రెడ్డి వీధిలో డోర్ నెంబర్ 1-373/1 గల యింటిలో యుండి ప్రస్తుతం తిరుపతి జిల్లా, తిరుపతి మండలం, తిరుపతి టౌన్, K.T. రోడ్డు, భవాని నగర్, RNR అవెన్యూ అపార్టుమెంటు, డోర్ నెంబరు 18-1-502/బి ప్లాట్ నెంబరు 11 గల యింటిలో యుండు లేట్ కొల్లు సిద్దారెడ్డి గారి కుమారుడు K. పృథ్విరెడ్డి గారి తరపున యావన్మందికి తెలియచేయడం ఏమనగా.

క్రింద కనిన షెడ్యూలు దాఖలా ఆస్తి లోని ప్లాట్లకు సంబంధించి ఇదివరలో నా కక్షికర్త అయిన K. పృథ్విరెడ్డి, 1) తిరుపతి జిల్లా, తిరుపతి అర్బన్, తిరుపతి టౌన్, వివేకానంద వీధి, సాయిరాం అపార్ట్‌మెంట్స్, డోర్ నెంబరు 13-7-914/L8 గల యింటిలో యుండు A.సూర్యనారాయణ గారి కుమారుడు ఆకుల గజేంద్ర ప్రసాద్ పేరిట జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ తేది: 12-07-2024. Doc.9231/2024 మరియు 2) చిత్తూరు జిల్లా, తవణంపల్లె మండలం, కట్టకిందపల్లె పోస్టు, చేకూరువారిపల్లె గ్రామములో యుండు K.మార్కొండయ్య గారి కుమారుడు K.M. దేవరాజులు పేరిట మరొక జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ తేది: 12-07-2024, Doc.9230/2024 లను చిత్తూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీస్ నందు రిజిస్టరు చేసి ఉన్నారు. తర్వాత పై కనిన నా కక్షికర్త యొక్క agents అయిన ఆకుల గజేంద్ర ప్రసాద్ & K.M. దేవరాజులు, పై కనిన రెండు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీలలో కనబరచిన ప్లాట్లలో కొన్నింటిని చిత్తూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీస్ నందు నా కక్షికర్త తరపున ఇతరుల పేరిట రిజిస్టరు చేసి ఉన్నారు.

ఇలావుండగా నా కక్షికర్తకు మరియు పై కనిన ఆకుల గజేంద్ర ప్రసాద్ & K.M.దేవరాజులు లకు లావాదేవీలలో సరిపడక మరియు నా కక్షికర్తకు రాబడిన విక్రయ పైకం ఇవ్వనందున, నా కక్షికర్త పై కనిన రెండు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీలు 1) జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ పత్రం తేది: 12-07-2024, Doc.9231/2024 ని రద్దు పరుస్తూ రిజిస్టరు రివోకేషన్ దస్తావేజు తేది: 27-05-2025 Doc.3501/2025 మరియు 2) జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ పత్రం తేది: 12-07-2024, Doc.9230/2024 ని రద్దు పరుస్తూ రిజిస్టరు రివోకేషన్ దస్తావేజు తేది: 27-05-2025 Doc.3500/2025 లను రేణిగుంట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీస్ నందు రిజిస్టరు చేసి ఉన్నారు. కావున మిగిలిన పైకనిన రెండు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ పత్రముల ద్వారా నా కక్షికర్త యొక్క పూర్వపు agents అయిన ఆకుల గజేంద్ర ప్రసాద్ & K.M.దేవరాజులు, నా కక్షికర్త తరపున అమ్మగా మిగిలిన క్రింద కనిన షెడ్యూలు దాఖలా ఆస్తులపై ఎలాంటి హక్కు లేదు, మరియు పైకనిన ఆకుల గజేంద్ర ప్రసాద్ & K.M.దేవరాజులు పైకనిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీలను చూపించి, క్రింద కనిన షెడ్యూలు దాఖలా ఆస్తులను అమ్ముటకు ప్రయత్నిస్తున్నారని నా కక్షికర్తకు తెలియ వచ్చినది. అలా ఎవరైనా పైకనిన ఆకుల గజేంద్ర ప్రసాద్ & K.M.దేవరాజులు ల నుండి షెడ్యూలు దాఖలా ఆస్తులకు సంబంధించి ఎలాంటి క్రయవిక్రయలావాదేవీలు జరిపినా, అవి ఎంతమాత్రం చెల్లనేరవు మరియు నా కక్షికర్త యొక్క హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదు మరియు అలాంటి వారిపై నా కక్షికర్త చట్టపరమైన చర్యలు తీసుకుంటారని, అట్టివాటికి సదరు వ్యక్తులు బాధ్యులగుదురు అని యావన్మందికి తెలియచేయడమైనది.

SCHEDULE: Chittoor District- Chittoor Sub - District - Chittoor Mandal- Chittoor Muncipal Corporation Area- No. 72- Chittoor Revenue Village Account- House Site property situated in S.No: 142/2 total extent of Ac.2.40cents paiki Ac.2.06cents bearing Plot Nos. 3, 4, 5, 6, 10, 13, 23A, 26, 27, 31, 32, 35, 37, 40.

గుర్రం ఈశ్వర్‌రెడ్డి, న్యాయవాది & నోటరీ, పీలేరు- 517214



మామిడికి గిట్టుబాటు ధర కల్పించాలి: కాంగ్రెస్

వెదురుకుప్పం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మామిడికి గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని గంగాధరనెల్లూరు నియోజకవర్గ కాంగ్రెస్ కన్వీనర్ రమేష్ డిమాండ్ చేశారు. శనివారం కార్వేటినగరం మండలం చింతమండి సమీపంలో ఉన్న ఓ జ్యూస్ ఫ్యాక్టరీ వద్ద రైతులతో కలసి నిరసన తెలిపారు. ఫ్యాక్టరీ మేనేజర్‌కి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

జగన్, భారతిరెడ్డిలు మహిళలకు క్షమాపణ చెప్పాలి

తెలుగు మహిళల నిరసన

చిత్తూరు సిటీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం జగన్, సాక్షి మీడియా ఎండీ భారతిరెడ్డిలు మహిళలకు క్షమాపణ చెప్పాలని తెలుగు మహిళలు డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని కోర్టు సమీపం నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. జగన్, భారతిరెడ్డి, జర్నలిస్టులు కేఎస్ఆర్, కృష్ణంరాజు, వైసీపీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అమరావతిని 'వేశ్యల రాజధాని' అని మాట్లాడిన కృష్ణంరాజును, సమర్థించిన కేఎస్ఆర్‌ను మహిళలు క్షమించేది లేదన్నారు. మరోవైపు మహిళల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడిన సజ్జలపైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వారిని ప్రోత్సహిస్తున్న సాక్షి చానల్ మూసేవరకు మహిళలు ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. చిత్తూరు పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు కార్జాల అరుణ, చుడా చైర్‌పర్సన్ కటారి హేమలత, విక్టోరియ, వరలక్ష్మి, నాగలక్ష్మి, ప్రతిభ, ఉదయ, అను, భువనేశ్వరి, పద్మ, రేవతి, పుష్ప పాల్గొన్నారు.


గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న తెలుగు మహిళలు

ఆ నలుగురికీ కన్నీటి వీడ్కోలు


కేశవులురెడ్డి, హేత్విక్ మృతదేహాల వద్ద నివాళి అర్పిస్తున్న టీడీపీ నాయకులు, మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి తదితరులు

వెదురుకుప్పం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక రాష్ట్రం బెంగళూరు శివారుప్రాంతమైన హోస్కోటలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నలుగురు జిల్లావాసులకు శనివారం కన్నీటి వీడ్కోలు పలికారు. వెదురుకుప్పం మండలం ఆళ్లమడుగుకు చెందిన కేశవులురెడ్డి(44), హేత్విక్ మృతదేహాల వద్ద పలువురు నివాళి అర్పించారు. వీరిలో.. వీరిలో జీడీనెల్లూరు తెలుగు యువత అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు గురుసాల కిషన్‌చంద్, బోడిరెడ్డి సుధాకర్‌రెడ్డి, వాణిజ్య విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు బట్టే చాణిక్యప్రతాప్, సర్పంచ్ నవనీతమ్మ, క్లస్టర్ ఇన్‌చార్జి మోహన్‌మురళి, నీటి సంఘ అధ్యక్షుడు దామోదరరెడ్డి, ఎస్సీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సుధాకర్ ఉన్నారు. అలాగే మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి కూడా నివాళి అర్పించారు. ఆయనవెంట నేతలు ధనంజయులురెడ్డి, యుగంధర్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, లోకనాథరెడ్డి, రామచంద్రారెడ్డి ఉన్నారు.

గంగాధరనెల్లూరు: మారేడుపల్లెకు తీసుకొచ్చిన శారద మృతదేహం వద్ద చిత్తూరు పార్లమెంట్ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రగుంట్ల కృష్ణమనాయుడు నివాళి అర్పించారు. ఆయనతోపాటు నేతలు శ్రీధర్‌యాదవ్, స్వామిదాస్, దేవసుందరం, పోలు రుషేంద్రరెడ్డి, బాబునాయుడు, విజయకుమార్‌రెడ్డి, యాగమరెడ్డి, గిరిబాబురెడ్డి, రుషేంద్రరెడ్డి, మాధవరెడ్డి, వెంకటేష్ యాదవ్, గోపి ఉన్నారు. ప్రభుత్వ విప్ థామస్.. శారద భర్త, పిల్లలతో ఫోన్లో మాట్లాడి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం థామస్ తరఫున రూ.10వేల ఆర్థిక సాయాన్ని టీడీపీ నేతలు అందజేశారు. అలాగే శారద మృతదేహం వద్ద మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, వైసీపీనేతలు చిన్నమరెడ్డి, వెంకటరెడ్డి నివాళి అర్పించారు.

శ్రీరంగరాజపురం: పుల్లూరు గ్రామానికి తీసుకొచ్చిన రమేష్ కుమార్తె తులసి మృతదేహానికి టీడీపీ మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి పూలమాల వేసి, నివాళి అర్పించారు. వీరితోపాటు నిరంజన్‌రెడ్డి, పుల్లూరు బాబు, సోమేశ్వర్‌రెడ్డి, పుల్లూరు దాము, ఉమాపతి, విజయకుమార్‌రెడ్డి, మునిరత్నంరెడ్డి, మహబూబ్ బాషా ఉన్నారు.


శారద, తులసి మృతదేహాల వద్ద నివాళి అర్పిస్తున్న కృష్ణమనాయుడు, జయశంకర్ నాయుడు

వరసిద్ధుడి సేవలో ప్రముఖులు

ఐరాల(కాణిపాకం), జూన్ 14 (ఆంధ్రజ్యోతి): స్వయంభు కాణిపాక వరసిద్ధుడిని శనివారం పలువురు ప్రముఖులు వేర్వేరుగా దర్శించుకున్నారు. వీరిలో.. ఏపీ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాజశేఖర్, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ మధుసూదన్‌రావు, ఏపీ సీటీఐ డీఐజీ మురళి రంభ ఉన్నారు. కాగా, వరసిద్ధుడి ఆలయానికి తిరుపతికి చెందిన చంద్రశేఖర్ తన కుటుంబీకులతో కలసి వెండి దీపం, నైవేద్య పాత్రలను విరాళంగా శనివారం అందించారు. ఇవి 3,500 గ్రాముల బరువున్నాయని, వీటి విలువ రూ.3,80,000 ఉంటుందని ఈవో పెంచలకిషోర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు కోదండపాణి, వాసు, సీఎఫ్‌వో నాగేశ్వరరావు ఆలయ ఇన్‌స్పెక్టర్లు రవి,బాలాజీనాయుడు, మాజీ చైర్మన్ మణినాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి -9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

WANTED
మదనపల్లెలోని BSA హాస్పిటల్ నందు పనిచేయుటకు గైనకాలజిస్ట్, నర్సులు, ల్యాబ్‌టెక్నీషియన్స్ కావలెను. సంప్ర: 94404 49625, 91103 12799
AJT - 1304

WANTED
తిరుపతిలోని రైల్వేస్టేషన్ ఎదురుగా ప్రముఖ లాడ్జినందు పనిచేయుటకు అనుభవం గల రూంబాయ్స్, క్లీనింగ్ లేడీస్ కావలెను. సంప్ర: 98485 86831, 79893 91110
AJT - 1335

WANTED
Wanted B.Sc., Chemistry Male / Female, M/s Coastal Laboratories Graddagunta (V), Akkampeta, Tada (M), Tirupati. Cont. 7013332427. Email : info@coastal-labs.com
AJT - 239874

WANTED
Wanted teachers for Primary,Higher class All Subjects and Computers Teacher, Hostel COOK, for a Reputed School in S.N Puram, Tirupati. Attractive salary. 9290898331, 7013881383.
AJT - 1332

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 237592

ప్లాట్స్ ఫర్ సేల్
తిరుపతి ఐఐటి దగ్గర నేషనల్ హైవేకి ఆనుకొని అత్యంత ప్రమాణాలతో కూడిన తుడ అప్రూవ్డ్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, డైరెక్ట్ ఓనర్. ఫోన్ : 9502774175 / 7995992114
AJT - 1333

PLOTS FOR SALE
తిరుపతి రేణిగుంట ఇంటర్నేషనల్ Airport ఎలక్ట్రానిక్స్ సిటీ ప్రక్కన సిగ్నేచర్ గార్డెన్స్ ఎదురుగా తుడా ఫైనల్ అప్రూవడ్ సెమి కమర్షియల్ ప్లాట్స్ అమ్మబడును నేరుగా సంప్ర :8096783848
AJT -1297

VEHICLE FOR SALE
» KA-41B-7907 TOYOTA ETIOS GD Model 2016, AP-26TL-4174 MAHINDRA BOLERO PICK UP Model 2018 వాహనములు 21.6.2025న ఉదయం 10-30 ని.లకు అమ్మబడును. వివరములకు అరుణా ఫైనాన్స్ లిమిటెడ్. © 91337 34102, 91823 19359
AJB- 311

ఇల్లు అమ్మకము
➜ రేణిగుంట, రాజ రాజేశ్వరి నగర్‌లో 300 చ॥గ॥ల స్థలంలో షుమారు 9వేల Sft. కట్టబడిన ఇల్లు అమ్మకానికి కలదు. సంప్ర॥ 94402 64527.
AJG-239303

ADMISSIONS
ఇంటర్మీడియట్ తప్పక పాస్ కావాలన్న విద్యార్థులు తిరుపతి నందు గల SLV జూనియర్ కాలేజీలో ఉద్యోగ అవకాశాలు గల Nursing + BiPC, MLT+BiPC, CSE+MPC గ్రూప్‌లో చేరండి. బాల/బాలికలకు హాస్టల్ వసతి కలదు. సంప్ర. : 9550310199
AJT - 1306

CHANGE OF NAME
I, JABEENATAJ KOTAGALLU (Old Name) W/o Kutagal Shaik Abdul Khadar, resident of Door No.2-823/6, R.T.C. Nallagutta, Piler Town, Post & Mandal, Annamayya District, A.P.-517214, I have changed my name as KUTAGAL SHAIK JABIN TAJ (New Name), W/o Kutagal Shaik Abdul Khadar.
AJT -1338

CHANGE OF NAME
I, HASHRAFUN KOTAGALLU (Old Name) W/o Late Kotagallu Peeran Saheb, resident of Door No.2-823/6, R.T.C. Nallagutta, Piler Town, Post & Mandal, Annamayya District, A.P.-517214, I have changed my name as KUTAGAL SHAIK ASRIFUN (New Name), W/o Late Kotagallu Peeran Saheb
AJT - 1339

CHANGE OF NAME
I, KOTAGALLU ABDUL KHADER (Old Name) S/o Late Kotagallu Peeran Saheb, resident of Door No.2-823/6, R.T.C. Nallagutta, Piler Town, Post & Mandal, Annamayya District, A.P-517214. I have changed my name as KUTAGAL SHAIK ABDUL KHADAR (New Name). S/o Late Kotagallu Peeran Saheb
AJT - 1337

NEUROLOGIST
డా.కె.నిరంజన్ బాబు, M.D (Med), D.M (Neuro) పక్షవాతం (Stroke), I.C.U (24hrs), ఫిట్స్ (మూర్ఛ) తలనొప్పి, మైగ్రేన్ తలతిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాలు నొప్పులు, సంప్ర. సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట, తిరుపతి సెల్ : 94944 03825.
AJT - 239953

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమర్పించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

రియల్ ఎస్టేట్
➜ 2.5 ACRES LAND SUITABLE FOR FARM LAND /VILLAS /LAYOUT, 20 minutes FROM TIRUPATI AND 100 mts FROM NH 205 CHENNAI-TIRUPATI HIGHWAY.CONT: 9445253860.
AJG-239181